క్లుప్తంగా

జగనన్నతోనే సంక్షేమం



మేనిఫెస్టోపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: జగనన్న పాలనతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్టారెడ్డి అన్నారు. గురువారం గుడ్డంపల్లి తండా, పూజారి తండా, సంకేపల్లి, ఉప్పలపాడు, కొడవండ్లపల్లి, బూదనంపల్లి, మర్తాడు, దొరిగిల్లు, ఏబిపల్లి తండా, ముక్తాపురంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బయపరెడ్డి, బీఏ ఓబిరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, పాల్యం క్రిష్ణ, కిరణ్‌మోహన్‌రెడ్డి, మునిచంద్ర, ప్రభాకర్‌రెడ్డి, రమణారెడ్డి, క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగించుకుందాం



వార్డులో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ధర్మవరంలో అభివృద్ధిని కొనసాగించుకుందామని ఎమ్మెల్యే సతీమణి సుప్రియ పేర్కొన్నారు. పట్టణంలోని 31వవార్డు సత్యసాయినగర్‌లో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యర్రగుంట భాగ్యలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ తోపుదుర్తి వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో లబ్ధి



బత్తినవారిపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, ఇస్మాయిల్

తనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి, నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్ అన్నారు. తనకల్లు మేజర్ పంచాయతీలోని దిగువ, ఎగువ బత్తినవారిపల్లి, రాచువారిపల్లి, కొంగరాళ్ల గుట్ట గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, లాయర్ ఫైజుల్లా, నాయకులు భక్తవత్సలరెడ్డి, శ్రీనివాసులునాయుడు, బైక్ భాస్కర్‌రెడ్డి, సంజీవురెడ్డి దేశాయి, శ్రీకంఠారెడ్డి, ఆదినారాయణరెడ్డి, నరసింహారెడ్డి, లోకేష్, దాము, ప్రభాకర్ రెడ్డి, చలపతి, రామాంజులు, దామోదరరెడ్డి, రామ్‌దేశాయ్, బీఎస్ తబ్రేజ్, చిదానందరెడ్డి, బీఎస్ కలాం, బీఎస్ నిజాం, తబ్రేజ్, అశోక్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, బాల్‌రెడ్డి, నరేంద్ర, సూరి, మాధవరెడ్డి, మబ్బు మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గోపాల్, జనార్దన్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, ముస్తఫా, సమరసింహారెడ్డి, వాల్మీకి సుధాకర్, సిద్దారెడ్డి, బాబాఫకృద్దీన్, శ్రీరాములు, శ్రీనివాసులు, డీలర్ నరసింహులు పాల్గొన్నారు.

కేతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



మోదుగులకుంటలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: ధర్మవరం అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం బంగారంపేట, మోదుగులకుంట, నిడిగల్లు గ్రామాల్లో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థతో కలిసి ప్రచారం చేపట్టారు. ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన సీఎం వైఎస్ జగన్‌ను, గుడ్‌మార్నింగ్, గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి ఆదరించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయ మండల కన్వీనర్లు మల్లప్పగారి మాదవ రెడ్డి, అల్లె సాయినాథ రెడ్డి, సింగిల్ విండో మాజీ మండలాధ్యక్షుడు పోరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు మారక శివారెడ్డి, సిద్దే రామక్రిష్టా రెడ్డి, మండల యువజన అధ్యక్షులు సిద్దే మోహన్ రెడ్డి, సిద్దే రవీంద్రా రెడ్డి, ఆర్వేటి కాటమయ్య, మారక శివానంద రెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, గుజ్జల హనుమంతు,కాకర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్



సమావేశానికి హాజరైన కార్యకర్తలు, అభిమానులు

- ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్‌అహ్మద్

ఎన్‌పీకుంట: సంక్షేమ పథకాల సారథిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకుంటే... చంద్రబాబు పేరు చెపితే వెన్నుపోటు, కరువు గుర్తుకు వస్తాయని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ అన్నారు. వెలిచలమల, పడమరనడిమిపల్లి పంచాయితీలలోని గ్రామాలలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, మాజీఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, కదిరి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జ్ పూలశ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలక్రిష్ణనాయుడు, రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, షామీర్‌బాషా, ప్రముఖ పారిశ్రామికవేత్త హరీష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాలలో యవకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ ప్రతి గడపను సందర్శించి 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వెలిచలమల గ్రామానికి చెందిన బోరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఏర్పాటు చేసిన విందుతో పాటు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో నాయకులు మాట్లాడారు. గత ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోను చూపించి అందులో చెప్పిన హామీలను నెరవేర్చామని చెప్పే సత్తా, జరిగిన అభివృద్ధిని ప్రజలకు చూపి ఓటు అడిగే సత్తా తమ పార్టీకే ఉందని అన్నారు. టీడీపీ కి మాత్రం తమ పాలనలో జరిగిన అభివృద్ధి ఇది అని చెప్పి ఓటు అడిగే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ వెంకటేశు, గ్రామకన్వీనర్లు గోవిందునాయక్, క్రిష్టారెడ్డి, అస్లం, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు బోరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ఈశ్వర్ నాయక్, ఈశ్వర్‌రెడ్డి, అల్లాబక్షు, మాజీ మండల కన్వీనర్ బాబాఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థికి ఓటమి భయం పట్టుకుంది

కదిరి టౌన్: టీడీపీ అభ్యర్థికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఆయన పదేపదే కుల,మతాల ప్రస్తావన తీసుకొస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం కదిరి మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో స్థానిక నాయకులు బీఎస్ మక్బూల్‌కు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా పాలన సాగిస్తున్న జగనన్నకు వస్తున్న జనాదరణతో టీడీపీ అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. మునిగిపోయే నావ లాంటి టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీతోనే భవిష్యత్ గ్యారెంటీ అని నమ్మే తమ పార్టీలోకి నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులందరూ చేరుతున్నారన్నారు. టీడీపీ మేనిఫెస్టోను ఎవ్వరు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ జాతీయ ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, ఆలయ మాజీ చైర్మన్ గోపాలక్రిష్ణ, నాయకులు రవి, శ్రీనివాసులు, రామచంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోసగాళ్ల మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు



దంపెట్లలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: టీడీపీ, జనసేన, బీజేపీ మేనిఫెస్టోను ప్రజలెవరూ నమ్మరని, గతంలో ఈ కూటమి చేసిన మోసం ఇంకా ప్రజల మదిలోనుంచి చెరిగిపోలేదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. గురువారం దంపెట్ల గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ఈ ముగ్గురు మోసగాళ్లు తమకు ఓటు వేస్తే అభివృద్ధి చేస్తామని జనాలను నమ్మించారన్నారు. అధికారం చేపట్టిన తరువాత ముగ్గురు తిట్టుకొని, కొట్టుకొని విడిపోయారన్నారు. మళ్లీ ఇప్పుడు కొత్త మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తే నమ్ముతారా? అని ప్రశ్నించారు.

ప్రజలు డిసైడయ్యారు..

ఈ ఎన్నికల్లో జగనన్నను సీఎం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఐదేళ్లగా జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పాలన అందించి, ఎందరో పేదలను ఆదుకున్నారన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు రెండు ఓట్లును ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. అంతకు ముందు గ్రామంలో సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, సొసైటీ అధ్యక్షులు చల్లా శ్రీరాములు, ఉప సర్పంచు నార్పింపల్లి రామాంజనేయులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు నేత కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నేతలు వెంకటనారాయణ, జి.కృష్ణమూర్తి, సి.నాగేష్, ఆదిశేషయ్య, కె.కాటమరాజు, ఓబులయ్య, ఎం.రమణ, చేదబావి తిరుపాలు, కొల్ల శంకరయ్య, రామ్మోహన, లక్కే హరి, ఎం.నరేష్, లక్ష్మన, శివయ్య, పెద్ద వీరనారప్ప, ఎం.రాములప్ప, బి.నాగభూషణ, సి.సుధాకర్, ఎల్.చిన్నవీరనారప్ప, ఎం.శివయ్య, సి.త్రిలోక్, కె.రవి, బొగ్గ వెంగముని, ఎ.నారాయణస్వామి, కె.రామాంజనేయులు పాల్గొన్నారు.

కేతిరెడ్డికి బ్రహ్మరథం

ధర్మవరం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గురువారం స్థానిక మున్సిపాలిటీలోని 13, 23, 21, 22, 24వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులిస్తూ, గుమ్మడి కాయలతో దిష్టితీస్తూ కేతిరెడ్డిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కేతిరెడ్డి ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో నవరత్నాల పథకాలను వంద శాతం అమలు చేసి జగనన్న పేద ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి చంద్రముఖి పీడను విరగడ చేయాలన్నారు. భారీ గజమాలతో వైఎస్సార్ విద్యార్థి విభాగం నేతలు కేతిరెడ్డిని సత్కరించారు.



గజమాలతో కేతిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

చంద్రబాబువి బూటకపు హామీలు

- అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇవ్వండి
- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బోయ శాంతమ్మ
- ఆయా గ్రామాల్లో గజమాలలతో ఘన స్వాగతం



మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ



రోడ్ షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు

చెన్నేకొత్తపల్లి: చంద్రబాబువి బూటకపు హామీలు. ఆ హామీలు నమ్మి మోసపోవద్దు. అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బోయ శాంతమ్మ కోరారు. గురువారం మండలంలోని గువ్వలగొందిపల్లి, ముష్టికోవెల, సుబ్బరాయనిపల్లి, న్యామద్దెల, చిన్నంపేట, హరియాన్‌చెరువు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బోయ శాంతమ్మకు ఆయా గ్రామాల ప్రజలు పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు ఇంటింటా హారతులు ఇచ్చి ఆహ్వానించారు. ముష్టికోవెల, చెన్నేకొత్తపల్లి గ్రామాల్లో వారిని గజమాలతో సత్కరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బోయ శాంతమ్మ మాట్లాడారు. అభివృద్ధి చేసిన వారిని గుర్తించాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. అవి యథావిధిగా కొనసాగాలంటే వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కులం, మతం, ప్రాంతం భేదాలు లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఫ్యాక్షన్ లేకుండా చేసి ప్రజలు సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. పరిటాల హయాంలో హత్యారాజకీయాలతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారన్నారు. సీఎం జగన్ పాలనలో ప్రజలు సుఖశాంతులతో హాయిగా జీవిస్తున్నారన్నారు. పరిటాల శ్రీరామ్‌కు ధర్మవరం టికెట్ ఇవ్వకపోవడంతో చెన్నేకొత్తపల్లి మండలానికి వచ్చి ప్రజలను ఓట్లడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. చంద్రబాబు ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని గుర్తు చేశారు. వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. రామగిరిలో బంగారు గనులను తెరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని, ఎంపీగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

'నన్ను బెదిరించలేదు'

కనగానపల్లి: భూ సమస్య వల్ల పార్టీ మారాలని భావించాం. తనపై ఎవ్వరూ బెదిరింపులకు పాల్పడలేదని వేపకుంట తలారి పుల్లప్ప తెలిపారు. మండలంలోని వేపకుంట గ్రామంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు బెదిరింపులకు పాల్పడినారని కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. కాని అందులో ఎటువంటి నిజం లేదన్నారు. వాస్తవానికి ఎమ్మెల్యే, ఆయన సోదరులు మా కుటుంబానికి ఎంతో సహాయం చేశారని తెలిపారు. ఎప్పటి నుంచో మేము వైఎస్సార్‌సీపీలో ఉంటున్నామన్నారు. కాని చిన్న భూ సమస్య విషయంలో స్థానిక నాయకులతో విబేధాలు వచ్చి టీడీపీ వారితో కలసిన మాట వాస్తవమేనన్నారు. ఈ సందర్భంలో తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తమను పిలిపించుకుని మా సమస్యలు అడిగి తెలుసుకున్నారని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారని వెల్లడించారు.

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



14వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఎస్ దిల్షాద్ పర్వీన్



కదిరిలో ప్రచారం చేస్తున్న డాక్టర్ బత్తల హరిప్రసాద్



కదిరిలో ప్రచారం చేస్తున్న బీఎస్ అఖిల్ అహ్మద్

కదిరి టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో కదిరిలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీ.ఎస్.అఖిల్ అహ్మద్ ప్రజలను కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు కో–ఆప్షన్ అమీర్‌బాషా ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారం చేపట్టారు. కౌన్సిలర్ షేక్ ఇలాహీ, పార్టీ సీనియర్ నాయకులు వేమల ఫయాజ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాఘవేంద్ర, మిలిటరీ ఆంజినేయులు, మహబూబ్ ఖాన్, అరీఫ్, బాబ్జాన్, మౌలా, ఇమ్రాన్, షమీవుల్లా,అక్రం, ఇమాం,ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: మహిళా పక్షపాతి జగనన్నకు మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ సతీమణి బీ.ఎస్.దిల్షాద్ పర్వీన్ ప్రజలకు సూచించారు. గురువారం పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ నూహిర దాదాపీర్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీషా సాదిక్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల ఫర్హనా ఫయాజ్ పాల్గొన్నారు.

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ మార్కెట్ నౌషాద్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్,బత్తల వెంకటరమణ ప్రచారం చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసా సాదిక్ బాషా,లీగల్ సెల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి,కౌన్సిలర్ షబ్బీర్ పాల్గొన్నారు.

సొంతగూటికి కార్యకర్తలు



పార్టీలో చేరిన వారితో మక్బూల్‌అహ్మద్, నేతలు

ఎన్‌పీకుంట: దిన్నిమీదపల్లి హరిజనవాడకు చెందిన సుమారు ఆరు కుటుంబాలు వారు గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ సమక్షంలో తిరిగి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. దిన్నిమీదపల్లి హరిజనవాడకు చెందిన మల్లయ్య, కొండయ్య, రామాంజులు, నరసింహులు, రవీంద్ర, నాగన్నను పార్టీలోకి ఆహ్వానించారు. మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, బాలక్రిష్ణనాయుడు, ఎం.హరీష్ రెడ్డి, పుల్లారెడ్డి, అంజన్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పింఛన్‌దారుల కష్టాలు



గాండ్లపెంటలో బ్యాంకుమిత్ర వద్ద పింఛన్‌దారులు

బత్తలపల్లి/ నల్లచెరువు/ గాండ్లపెంట : పింఛన్ కోసం అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేసే ప్రక్రియకు వలంటీర్లను దూరం చేయడంతో ఈ నెల కూడా వారికి అవస్థలు తప్పడంలేదు. ఈ నెలకు సంబంధించిన పింఛన్‌ను బుధవారం బ్యాంకులకు జమ చేయడం, సచివాలయ ఉద్యోగులు ఇవ్వడంతో వారు పంపిణీని ప్రారంభించారు. మరికొందరికి బ్యాంకుల్లో జమ చేయడంతో గురువారం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉంటడంతో తీవ్ర ఇక్కట్లకు గురువుతున్నారు.

గత పాలన గుర్తుస్తోంది..



టీడీపీ హయాంలో పింఛన్ కోసం వారాల తరబడి ఎదురు చూసేవాళ్లం. రెండు నెలలుగా పింఛన్ కోసం సచివాలయాలు, బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నాం . ఈ పరిస్థితి చూస్తుంటే చంద్రబాబు భయంకర పాలన గుర్తుస్తోంది. చంద్రబాబుకు మొదటి నుంచి పింఛన్‌దారులు అంటే చిన్నచూపే తన స్వార్థ రాజకీయాలకు వలంటీర్ల సేవలను మాకు దూరం చేశాడు. – గంగులమ్మ, కె.పూలకుంట, నల్లచెరువు మండలం

చేనేతల సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకే

- వైఎస్సార్‌సీపీలో చేనేత నేత చింతా అమర్‌తో పాటు 70 కుటుంబాలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన చింతా అమర్‌తో పాటు 70కుటుంబాలు



బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: చేనేతల సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక రేగాటిపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ చేనేత ప్రముఖుడు చింతా అమర్‌తో పాటు 70కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీలోకి చేరిన వారిలో పోలేపల్లి ప్రసాద్, పెద్దకోట్ల శేషయ్య, అన్నం నాగరాజు, నారాయణస్వామి, పసుపులేటి వెంకటరమణలతో పాటు 70కుటుంబాల వారు ఉన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చేనేతలకు పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా జగనన్న పాలన అందించాన్నారు. నేతన్న నేస్తం పథకం ద్వారా మగ్గం ఉన్న ప్రతి కార్మికునికి యేడాదికి రూ.24వేలు చొప్పున 5ఏళ్లు పాటు ఒక్కో కుటుంబానికి రూ.1.20 లక్షల లబ్ధిని చేకూర్చామన్నారు.

కేతిరెడ్డి అభివృద్ధికి ఆకర్షితుడనై పార్టీలోకి చేరా

ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై వైఎస్సార్‌సీపీలోకి చేరినట్లు చేనేత ప్రముఖుడు చింతా అమర్ తెలిపారు. చేనేతలంతా ఏకతాటిపై నిలిచి వైఎస్సార్‌సీపీని గెలిపించి కేతిరెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా చేసుకుంటామన్నారు. చేనేత నాయకులు గద్దం శ్రీనివాసులు, తరుణికంటి రమేష్, కాచర్ల అంజి, సిద్ది రాజేష్, గుర్రంరాజ,లాయర్‌క్రిష్ణ, కౌన్సిలర్‌లు చందమూరి నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు బాలిరెడ్డి, చిల్లా భాస్కర్‌రెడ్డి, యువజన విభాగం నాయకులు చింతా భాస్కర్ రెడ్డి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, చింతకాయల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

బత్తలపల్లి: బత్తలపల్లి మండలంలో కూటమికి షాక్ తగిలింది. రాఘవంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు నరసింహులు, నరేంద్ర, శేఖరప్ప, చాకలి ముత్యాలు, చంద్రశేఖర్, ఈరప్ప, వేల్పుమడుగుకు చెందిన ముత్యాలు, పోట్లమర్రికి చెందిన ఈరప్ప వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, నాయకులు రాజవీరారెడ్డి, పెద్దకోట్ల శివారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

ధర్మవరం అర్బన్: ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు సమీపంలో గురువారం ముదిగుబ్బ మండలం ఎం.కొట్టాల, ఎస్ఎస్‌పీ కొట్టాల, తాండా గ్రామాలకు చెందిన 16 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారందరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎం.కొట్టాలకు చెందిన రాగే శ్రీరాములు ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన శ్రీరాములు, కె.మహేంద్ర, ఈశ్వరమ్మ, వేణుగోపాల్, ఓబిలేసు, ఆదినారాయణ, కిరణ్‌కుమార్, వెంకటరమణ, వెంకటేష్, అజయ్‌కుమార్, శ్రీనివాసులు, రామకృష్ణ, సురేష్, దివాకర్, మోహన్‌వంశీ, రమేష్, శివకుమార్, డి.శేఖర్, సతీష్, పరుశురాం, జ్ఞానేంద్ర, ఆదినారాయణ, ఆర్.శ్రీరాములు, డి.వెంకటేష్ వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పట్టణంలోని 17వవార్డుకు చెందిన 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారందరికి ఎమ్మెల్యే కేతిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నీలూరి ప్రకాష్ ఆధ్వర్యంలో టీడీపీ కుటుంబాలు గంగాధర్, సురేంద్ర, నాగన్న, వీరేష్, నరసింహ, ఉమాదేవి, భవాని, లక్ష్మి, సాయి, సాయిశ్వరి, పుష్పలత తదితర కుటుంబాలు వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం చిన్నకోట్ల గ్రామానికి చెందిన 13 కుటుంబాల వారు చిన్నకోట్ల సర్పంచ్ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలో చేరిన ముదిగుబ్బ మండలం ఎం.కొట్టాల, ఎస్ఎస్‌పీకొట్టాల, తండావాసులు



ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 17వవార్డుకు చెందిన 15 టీడీపీ కుటుంబాలు



టీడీపి నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న చిన్నకోట్ల టీడీపి కార్యకర్తలు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు



మక్బూల్ సమక్షంలో పార్టీలో చేరిన తుమ్మలబైలు టీడీపీ నేతలు



వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ సర్పంచ్ ఖలీల్, టీడీపీ నేతలు

గాండ్లపెంట: మండలంలో రోజు రోజుకు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు పెరుగుతున్నాయి. గురువారం తుమ్మలబైలు, తాళ్లకాల్వ గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలు టీడీపీని వీడి కదిరి అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్‌సీపీ చేరారు. తుమ్మలబైలుకు చెందిన 40 కుటుంబాలు మండల పార్టీ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. తాళ్లకాల్వ గ్రామానికి చెందిన వేపరాల మాజీ సర్పంచ్ ఖలీల్‌తో పాటు 10 టీడీపీ కుటుంబాలు బీఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు అఖిల్‌అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వజ్రభాస్కరరెడ్డి, తుమ్మలబైలుతండా సర్పంచ్ బుక్యారవీంద్రనాయక్, రాజన్న, క్రిష్టానాయక్, మురళీ, మాజీ కన్వీనర్ దామోదర్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.